



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష, బీసీ సంఘం నాయకులు

సమాజ దిక్సూచి ప్రజాశక్తి

- ప్రజలు మరింత ఆదరించాలి
- కర్నూలు ఎడిషన్ కలర్ మిషన్ ప్రారంభోత్సవంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సమాజాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఏం చేయాలనేది ప్రజాశక్తి చెబుతుందని, ప్రజాశక్తి సమాజానికి దిక్సూచి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ పేర్కొన్నారు. ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ కేంద్రంలో కలర్ మిషన్ ప్రారంభోత్సవాన్ని గురువారం నిర్వహించారు. తొలుత సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ రిబ్బన్ కట్ చేశారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య కలర్ మిషన్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ కలర్ పేజీల వల్ల కొంత మంది ఆకర్షితులవుతారన్నారు. ప్రజల పత్రిక ప్రజాశక్తి అని తెలిపారు. ప్రజాశక్తి చదవడం వల్ల ప్రపంచానికి సంబంధించిన ప్రతి విషయంపై అవగాహన వస్తుందన్నారు. ప్రజాశక్తి వ్యాపారం కోసం పెట్టుకున్న పత్రిక కాదని, ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజా ఉద్యమాలకు బాసటగా ఉంటుందని తెలిపారు. ఈ పత్రికను ప్రజలు మరింత ఆదరించి మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రజా పోరాటాల కరదీపికగా ప్రజాశక్తిని పెట్టుకున్నామని, పత్రికను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని, వాస్తవాలను వెలుగులోకి తేవాలని, తప్పులను ఎత్తి చూపాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎ.గఫూర్, వేదికపై నరసింహా, కాతా రమేష్‌రెడ్డి, తులసిదాసు, జి.పుల్లయ్య, గౌస్ దేశాయి, బతకన్న ,పి చంద్రయ్య

మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. టిడిపి నంద్యాల జిల్లా నాయకులు కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇతర పత్రికలకు ధీటుగా పోటీపడి ప్రజాశక్తి వార్తలను ప్రచురిస్తోందన్నారు. ప్రజాశక్తి ఎప్పుడూ ప్రజల పక్షంగానే ఉంటుందని తెలిపారు. కవి గుంపుల వెంకటేశ్వర్లు ప్రజాశక్తి దినపత్రికపై కవిత చదివి వినిపించారు. ప్రజానాట్య మండలి కళాకారులు సుబ్బరాయుడు, సుంకన్న, సుజాత, ఆశన్నలు అభ్యుదయ, ప్రజాశక్తిపై గేయాలను ఆలపించారు. ప్రజాశక్తి డెస్క్ ఇంఛార్జి పి.చంద్రయ్య వందన సమర్పణ చేశారు. ప్రజాశక్తి ఎడిషన్ కమిటీ సభ్యులు ఎం.మంగయ్య, ఎస్ఎడి బాషా, ఎం.రాజు, ఎల్లాగౌడ్, స్టాఫ్ రిపోర్టర్ ఎంయు వినయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్ నేతృత్వంలో శిక్షణ పొంది మెడల్స్ సాధించిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అతిథులు ప్రదానం చేశారు.





మాట్లాడుతున్న టిడిపి నాయకులు కాతా రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బతుకన్న

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బతుకన్న మాట్లాడుతూ ఇతర పత్రికలు పెత్తందారుల చేతుల్లో పని చేస్తున్నాయని, ప్రజాశక్తి పెత్తందారుల పక్షం కాదని, ప్రజల పక్షమని తెలిపారు. ప్రజాశక్తి వాస్తవైన వార్తలను ప్రచురిస్తోందన్నారు. ప్రజాశక్తి భవిష్యత్తులో




రిబ్బన్ కట్ చేసి కలర్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎ.గఫూర్

పాఠకుల ఆదరణతోనే..

- ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీ దాస్



ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీ దాస్ మాట్లాడుతూ పత్రికను ఆదరిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజాశక్తి 1981లో మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో దినపత్రికగా ప్రారంభమైందని, 44 ఏళ్లుగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఏ ఒక్క రోజూ ఆగిపోకుండా పత్రికను తీసుకొచ్చామని తెలిపారు. కరోనా సమయంలోనూ సిబ్బంది ప్రాణాలకు తెగించి పని చేశారని, అలాంటి క్లిష్ట సమయంలోనూ పత్రికను తీసుకొచ్చామని, పాఠకుల ఆదరణ మూలంగానే అది సాధ్యమైందని అన్నారు. కర్నూలు, విశాఖ, ఒంగోలులో కలర్ మిషన్లను తీసుకొస్తున్నామన్నారు. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే లక్ష్యం కోసం ప్రజాశక్తి పని చేస్తుందన్నారు. మిగతా అన్ని పత్రికలతో వార్తల విషయంలో పోటీ పడతామన్నారు. సిబ్బంది మరింత పట్టుదలతో పని చేయాలని సూచించారు.



నిక్కచ్చి కలిగిన వార్తలు

- రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య



రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ వేరే పత్రికల విధానాలకు, ప్రజాశక్తి విధానాలకు తేడా ఉంటుందన్నారు. ప్రజాశక్తిలో నిక్కచ్చి కలిగిన వార్తలు ఉంటాయన్నారు. యువకులు, నిరుద్యోగులకు ఉద్యోగ, పోటీ పరీక్షలకు కావలసిన సమాచారం ప్రజాశక్తిలో దొరుకుతుందన్నారు. సమాజంలో ప్రశ్నించే గొంతుల తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రజాశక్తితో తనకు 20 ఏళ్లుగా అనుబంధం ఉందన్నారు. ప్రజాశక్తి లాంటి పత్రికను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిబ్బందికి, విలేకరులకు, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

బాధ్యతగా భావించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్



ప్రజాశక్తిని ముందుకు తీసుకెళ్లడాన్ని అందరూ బాధ్యతగా భావించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ తెలిపారు. వామపక్ష భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ప్రజాశక్తిని ప్రజల్లోకి మరింత విస్తారంగా తీసుకెళ్లాలని కోరారు. మిగతా పత్రికలు వ్యాపారం కోసం ఉంటే ప్రజాశక్తి ప్రజల కోసం ఉందని గుర్తుచేశారు. పత్రికను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సిబ్బంది అకుంటిత దీక్షతో పని చేస్తున్నారన్నారు.

ఎస్టీ హోదా కల్పనకు నివేదిస్తాం

- కలెక్టర్ రంజిత్ బాష

- ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పనకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ పి.రంజిత్ బాష తెలిపారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి కలెక్టర్ పి.రంజిత్ బాష పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సునయన ఆడిటోరియంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ రంజిత్ బాషతో పాటు ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పుణ్య భూమి, కర్మ భూమి భారత దేశమని, రామాయణం పూజ్య గ్రంథమని తెలిపారు. అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు 24 వేల శ్లోకాలు రాశారని తెలిపారు. తన చుట్టూ పుట్ట పెరిగినా దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడని చెప్పారు. అందుకే ఆయన వాల్మీకి మహర్షి అయ్యారని తెలిపారు. కర్నూలులో బీసీ హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. టూరిజం డైరెక్టర్ ముంతాజ్, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ నాయుడు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు, వాల్మీకి/బోయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కుబేర స్వామి, కురువ, మాదాసు కురువ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామకుమార్, బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, బీసీ సంఘాల నాయకులు సత్రం రామకృష్ణ, బేతం కృష్ణుడు, సందడి మహేష్, ఈపూరి నాగరాజు పాల్గొన్నారు. **కర్నూలు (క్రైమ్)** జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ జి.బిందు మాధవ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవత విలువలు, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. సదరన్ రీజియన్ హోమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, నారాయణ, జావేద్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్పీ బిందు మాధవ్

సచివాలయ ఉద్యోగులు భాగస్వామ్యం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా మార్చే ఉద్యమంలో సచివాలయ ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. గురువారం ఉల్లాస్ కార్యక్రమం అమలు పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో 50 ఏళ్ల లోపు ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు. జిల్లా పరిషత్ సిఇఒ నాసరరెడ్డి, వయోజన విద్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఇఒ శామ్యూల్, డిపిఒ భాస్కర్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ, డిఆర్‌డిఎ ఎపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



పాటలు పాడుతున్న పిఎన్ఎం కళాకారులు ఆశన్న, సుంకన్న, సుజాత , సుబ్బారాయుడు

అలరించిన సామాజిక గేయాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజాశక్తి కలర్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎడిషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా ప్రజా నాట్యమండలి కళాకారులు ఆర్ఎ. సుజాత రంగులలోవిలసిల్లె నవజీవన హరమా, నలుదిక్కుల పయనించే వార్తా హరమా, అంటూ ప్రజాశక్తిపై పాట పాడారు. ప్రజాశక్తి ప్రభంజనం సాగుతోంది రా, ప్రజాతంత్ర ఉద్యమం బాసటగా నిలిచి, అనే గేయాన్ని ఆశన్న ఆలపించారు. నాగసుంకన్న మారాలి మన సమాజం, మారాలి, మారాలి మన సమాజం అంటూ గేయాలాపన చేయగా సుబ్బ రాయుడులు తమ గొంతులను కలిపి,డప్పు సహకారం అందించారు. కీబోర్డ్ ప్లేయర్ వెంకటేశ్వర్లు తమ వాయిద్య సహకారాన్ని అందించారు. గుంపులవెంకటేశ్వర్లు ప్రజాశక్తి ఔన్నత్యాన్ని గురించి కవితను వినిపించారు.

183 మందికి షోకాజ్ నోటీసులు జారీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో విద్యాశాఖలో 183 మందికి ముఖఆధారిత హాజరు నమోదులో అలసత్వం వహించిన 1083 మందికి షోకజ్ నోటీసులను జారీచేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో అనేకమంది మండల విద్యాశాఖ అధికారులు కెజిబివి , మోడల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు తుగ్గలికి ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు రాక

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి గ్రామానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు శుక్రవారం వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి గ్రామ పంచాయతీ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా తుగ్గలి గ్రామంలో ఎమ్మెల్యే కెఇ. శ్యాంబాబు చేతుల మీదుగా ఇటీవల నూతనంగా చేపట్టిన సిసి రోడ్లు, కాలువ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని సిసి రోడ్లు నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. జొన్నగిరి,హుసేనాపురం గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా చేపడుతున్న సిసి రోడ్లు నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఇశ్యాంబాబు పాల్గొంటారన్నారు.

వక్ఫ్‌చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానించాలి



ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కేరళ రాష్ట్ర ప్రభుత్వ తరహాలో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం తెచ్చేవక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఏ.సుభాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు , ఎస్ఎం.డి షరీఫ్ డిమాండ్ చేశారు. పదవి స్వీకరణ సమయంలో రాజ్యాంగంపై ప్రమాణం చేస్తూ, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన స్వేచ్ఛ ,సమానత్వాలను, లౌకిక విధానాలను సమైక్యత, సమగ్రతలను, కాపాడుతామని ప్రమాణం చేశారు. కేంద్రం ప్రవేశపెట్టే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకడం ,లౌకిక రాజ్యాంగాన్ని ,సమానత్వాన్ని సార్వభౌమత్వాన్ని, మతాల కులాల మధ్య ఐక్యతకు విఘ్నం కల్పించడమే అవుతుందన్నారు. పూర్వీకులు ఆయా సామాజిక తరగతుల అభివద్ధికి ఉన్నతికి అల్లాహ్ పేరుతో చేసిన వక్ఫ్ భూములు, స్థలాలు చిర, చరాస్తులను, అన్యుల ఆక్రమణ ,అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ రక్షణ కల్పించాలని కోరారు. వక్ఫ్ బోర్డు,ఆయా ఆస్తుల నిర్వహణ కమిటీల పర్యవేక్షణలో ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి వాటిపై వచ్చే ఆదా యాలను వినియోగించాలని ప్రభుత్వాన్నివారు కోరారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయకపోతే ప్రజలను సమీకరించి ప్రభుత్వం పై ఒత్తిడి చేసే లా ఆవాజ్ కమిటీగా పూనుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలడానికి ఆందోళన పోరాటాలు చేయడానికి వెనకాడబోమన్నారు.

దొడ్డి పాడులో పల్లెపండుగ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం డొడ్డిపాడు మజారా గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచి బోయ పద్మావతి, ఎం పి టి సి సభ్యులు కే మునిస్వామి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు పిఆర్ఎఇ రవిమోహన్ రెడ్డి, ఇఒఆర్ డిస్ నగేష్, ఎపిఒ మద్దీశ్వరమ్మ, టిఎ రాజేష్, విఆర్ఒ రాజు పంచాయితీ సెక్రటరీ సంజీవ రావు,నాయకులు ఎస్.మహబూబ్‌బాష, యాగంటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు గరీబ్ బాష, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ ఆదేశించారు. గురువారం భాగ్యనగర్ 30వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెలవులు నమోదు, హాజరు పట్టికను పరిశీలించారు. లాగిన్లలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తుల వివరాలను అడిగితెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో జరిగే అభివృద్ధి పనులపై నివేదికలు రూపొందించుకోవాలని, అంగన్వాడీ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు, విధుల్లో భాగంగా బయటకు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పలు రికార్డులను, దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్ఒ జునైద్, మేనేజర్ ఎన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా, స్థానిక గౌరీ గోపాల్ ఆసుపత్రి కూడలిలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి కర్నూలులో నగర మేయర్ బివై.రామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రాశారని, ఆయన గొప్పతనం గురించి వివరించారు.

గూడూరులో వాల్మీకి జయంతి

గూడూరు: గూడూరు నగర పంచాయతీలో వాల్మీకి జయంతి పండుగను పురస్కరించుకొని గూడూరు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం.మద్దిలేటి, ఉపాధ్యక్షులు సంగాల మధు, ట్రెజరర్ కొండగిరి మద్దిలేటి, సెక్రటరీగిడ్డయ్య, కోశాధికారి రామచంద్రుడు, జాయింట్ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి గుడిలో మేళ తాళాలతో ఆదికవి వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి సంఘం నేతలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

సి బెళగల్ : మండలంలోనీ బురాన్ దొడ్డిలో, గొల్లలదొడ్డిలో, బ్రాహ్మణ దొడ్డి, సంఘాల, కె సింగవరం, ముడుమాల, సి బెళగల్ గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ లు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని ఐక్యతను చాటారు. సాయంత్రం ఊరేగింపుగా జయంతి సంబరాలు చేస్తూ ముగించారు.

ఇదా మంచి ప్రభుత్వ పోకడ : ఐద్వా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మంచిమద్యం పేరిట మద్యం దుకాణాలను ఏ నిబంధనలు లేకుండా అనుమతించడాన్ని ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు యన్.అలివేలు కె. అరుణ ఖండించారు. గత రెండు రోజులుగా జిల్లాలో అనేక చోట్ల స్థానికంగా ఏ నిబంధనలు పాటించకుండా ముందస్తు ప్రకటనలు లేకుండా మద్యం షాపులు పెట్టడాన్ని మహిళలు వివిధ వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. గతంలో షాపు ఎక్కడ పెట్టాలో నిర్ణయించి లైసెన్స్ మంజూరు చేసే నిబంధనలకు భిన్నంగా టిడిపి కూటమి ప్రభుత్వం మద్యం షాపులను మంజూరు చేయడం ఏ ప్రజల సంక్షేమం కోసం? మద్దతుదారుల లాభాలు, ప్రభుత్వ ఆదాయం తప్ప మత్తు పదార్థాలు తాగడంతో మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, ఇళ్లలో కొట్టడం, రకరకాలుగా హింసించడం వాళ్ళకు కన్పించడం లేదా? మంచి మద్యం మత్తు కలిగించదా? ఆ పేరుతో 800 షాపులు పెంచడం జనాన్ని బాగా తాగండి అని ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నించారు?. తెలుగు దేశం ఎమ్మెల్యే లు షాపుల దగ్గర వాటాలు డిమాండ్ చేస్తున్నట్లు పుంఖాను పుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. అక్రమంగా వాటాలు పొందేవారు విచ్చలవిడిగా అక్రమ అమ్మకాలకు అవకాశం కల్పించనున్నారు. అందుకే జనం గొర్రెలను తినేవాడు పోయి, బర్రెలను తినేవాడు వచ్చాడనుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజల ఘోష ఆలకించండి. మద్యనియంత్రణ చర్యలు చేపట్టండి. బడి, గుడి, నివాస ప్రాంతాలలో లైసెన్సులను రద్దు చేయకపోతేతగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

కోడుమూరులో రాజవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్



కీర్తిశేషులు రాజా వర్ధన్ రెడ్డి 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని కోడుమూరులో అన్నదాన కార్యక్రమం శ్రీ వాసవి కళ్యాణమండపంలో గురువారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, టిడిపి కోడుమూరు మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రాజవర్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

టిడిపి మాజీ ఎంపిపి డాక్టర్ రాజ వర్ధన్ రెడ్డి సేవలు మరువలేనివని సర్పంచి శీలమ్మ అన్నారు. రాజ వర్ధన్ రెడ్డి జన్మదిన జ్ఞాపకార్థ సందర్భంగా పసుపుల గ్రామంలో అక్షిత భవన్ నందు, బ్లైండ్ విద్యార్థినీ, విద్యార్థులకు పసుపుల గ్రామ సర్పంచి బొగ్గుల శీలమ్మ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంధులకు పండ్లు పంపిణీ చేస్తున్న సర్పంచి శీలమ్మ



దిగువకు 29 వేల క్యూసెక్కులు

- 7 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - హొళగుంద

తుంగభద్ర డ్యాం నుంచి రోజుకు 29వేల క్యూసెక్కుల నీటిని 7 గేట్ల ద్వారా దిగువ విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 105 టిఎంసిలు కాగా ప్రస్తుతం 102 టిఎంసిల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 28,601 క్యూసెక్కుల నీరు తుంగభద్ర డ్యామ్‌కు వచ్చి చేరుతోంది. వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఇన్‌ఫ్లో మరింత పెరిగితే, మరికొన్ని గేట్లు ఎత్తి నీటిని దిగువ విడుదల చేసే ఆలోచనలో ఉన్నట్లు తుంగభద్ర బోర్డు సెక్షన్ ఆఫీసర్ రాఘవేంద్ర గురువారం తెలిపారు. దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు కూడా జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కార్యకర్తకు రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

తమను నమ్ముకున్న కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, వైసిపి నాయకులు వై.సీతా రామిరెడ్డి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించి భరోసా ఇచ్చారు. మంగళి రామకృష్ణ అనే కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని గురువారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సూచన మేరకు రామచంద్ర నగర్ కాలనీలో ఉన్న రామకృష్ణ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ సి.వి.విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న సీతారామిరెడ్డి

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థి

ప్రజాశక్తి - ఆదోని

గతనెల 30న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ పి.వి.నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అంతకుముందు ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 30న మండల స్థాయి చెకుముకి పరీక్ష పోటీలు ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో నిర్వహించినట్లు తెలిపారు. ప్రయివేట్ పాఠశాలలకు జరిగిన పోటీల్లో విద్యశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఇందుకు తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. విజేతలుగా మురళీకృష్ణ (10వ తరగతి), యువరాజ్ (9వ తరగతి), షాహిని (7వ తరగతి) నిలిచారని తెలిపారు. పాఠశాల అధ్యక్షులు జ్యోతి, అధ్యాపకులు ప్రతాప్, లలిత, శివజ్యోతి, దొరబాబు, శ్వేతామాయ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు హాజరు కావాలి

- ఎంపిడిఒ అల్లా బకాష్




ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కార్యాలయంలో అభివృద్ధిపై జరిగే శిక్షణ తరగతులకు మండలంలోని 13 పంచాయతీల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు హాజరు కావాలని ఎంపిడిఒ అల్లా బకాష్ తెలిపారు. గురువారం మండల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 18, 19న ఉపసర్పంచులకు, వార్డు సభ్యులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులందరూ ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు సమాచారం ఇచ్చి శిక్షణ తరగతుల్లో పాల్గొనేలా చూడాలని చెప్పారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. **కౌతాళం** మండల కార్యాలయంలో అభివృద్ధిపై జరిగే శిక్షణ తరగతులకు మండలంలోని 30 పంచాయతీల ఉప సర్పంచులు, ఒక పంచాయతీకి ఇద్దరు వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఎంపిడిఒ సుబ్బరాజు తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- ప్రముఖుల నివాళి

మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి





ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ




చిప్పగిరిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - మంత్రాలయం

వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా గుర్తించిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు నీరాజనం పలికారు. గురువారం మండలంలో వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 52 బసాపురం గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డిలు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, టిడిపి యువ నాయకులు మాధవరం రామకృష్ణా రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ, ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి.లక్ష్మన్న వేర్వేరుగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో వాల్మీకి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ వాల్మీకి నాయకులు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, నాయకులు జనార్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వాల్మీకి నాయకులు డిసి.తిమ్మప్ప, టిడిపి పట్టణ ఇన్‌ఛార్జీ వరదరాజులు, దుళ్లయ్య, జనసేన నాయకులు బివి.రవిచంద్ర, వన్నూరు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని పోస్టు ఆఫీస్ ఎదురుగా ఉన్న వాల్మీకి భవన స్థలంలో వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా వాల్మీకి నాయకులందరు ఎమ్మెల్యే బీవీని గజమాలతో సన్మానించారు. విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. 40 ఏళ్లుగా తన తండ్రి, మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి బీసీలకు అండగా నిలుస్తూ, ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా గెలిచారని తెలిపారు. గతంలో తన తండ్రి బీవీ.మోహన్ రెడ్డి వాల్మీకి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. ఈ స్థలంలోని వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. **చిప్పగిరి**లో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బి.విరుపాక్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి, పూజలు చేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు వాల్మీకులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని కోరారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం వల్లనే ఈ రోజు వాల్మీకులకు ఒక గుర్తింపు ఏర్పడిందని తెలిపారు. మాజీ ఎంపిటిసి మల్లికార్జున, లోకనాథ్, ఉప సర్పంచి పెద్దపెద్దయ్య, మహానంది, రాము, పెద్దయ్య, లాలు స్వామి, ధనంజయ, శ్రీరాములు పాల్గొన్నారు. **హొళగుంద**లో వాల్మీకి జయంతి ఉత్సవానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **నందవరం** విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిచారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ కె.ఉపేంద్ర రెడ్డి, వర్ధన్ గౌడ్, శరణ బసవరాజ్ గౌడ్, పశు వైద్యాధికారి గిరిప్రసాద్, కనకవీడు శ్రీరంగ, జంబు వీరేష్ గౌడ్, చెన్న బసవరాజ గౌడ్, ఉప్పర రమేష్, ఉప్పర పంపయ్య, చాకలి ముని, తెలుగు గణేష్, ఢిల్లీ భీమన్న, మంగళి వినోద్, కుమ్మరి వీరేష్, వాల్మీకి నాగరాజ్, చంద్రప్ప గౌడ్, నరసప్ప, పంపయ్య, రంగన్న, అంజనప్ప స్వామి పాల్గొన్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లో వాల్మీకులు వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. నందవరం సరస్వతి విద్యాపీఠంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. **కౌతాళం**లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య మాట్లాడుతూ... యువత విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు. సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, వెంకటపతి రాజు, రామలింగ, నీలకంఠ రెడ్డి, గిరి, మల్లయ్య, గొట్టయ్య, వీరేష్ పాల్గొన్నారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్, ఉప సర్పంచి తిక్కయ్య, దాట్ల సుబ్బరాజు, టిడిపి కౌతాళం పట్టణ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, తోవి గ్రామంలో సర్పంచి నరసప్ప ఆధ్వర్యంలో వేర్వేరుగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. **ఆస్పరి** మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆస్పరి, హలిగేర గ్రామాల్లో వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటాన్ని ఆటోపై అధిష్టించి పుర వీధుల గుండా ఊరేగించారు. తహశీల్దార్ శివ శంకర్ నాయక్, ఎంపిడిఒ గీతా వాణి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. **ఆదోని**లోని కల్లుబావి, వాల్మీకి నగర్ ప్రాంతాల్లో వాల్మీకి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడుకు నిర్వాహకులు స్వాగతం పలికారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు వాల్మీకి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. టిడిపి యువ నాయకులు మారుతి నాయుడు, నాయకులు బుద్ధారెడ్డి, తిమ్మప్ప, వెంకటేష్, మల్లి, నారాయణ, గోనబావి గోపాల్, ఆరెకలు రామకృష్ణ ఉన్నారు. **ఆదోని** పట్టణంలో కల్లుబావి ప్రాంతంలో గల వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు కల్లుబావిరాజు మాట్లాడారు. అనంతరం గుడిసె కృష్ణమ్మను పూలమాల, శాలువాతో సన్మానించారు. **పెద్దకడబూరు** మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. పెద్దకడబూరు, కమ్మలదిన్నె, హెచ్.మురవణి, కల్లుకుంట, చిన్నతుంబళం, బసలదొడ్డి తదితర గ్రామాల్లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమ్మలదిన్నె గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడిపి నియోజకవర్గ నాయకులు రామకృష్ణా రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, మల్లికార్జున, ఈరన్న, తాయన్న, నరసన్న, లక్ష్మన్న, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



ఆదోనిలో నివాళులర్పిస్తున్న మీనాక్షి నాయుడు



హొళగుంద



కౌతాళం

వరి రైతుకు కష్టాలు

ప్రజాశక్తి - కౌతాళం

తుఫాన్ గాలికి తుంగభద్ర నదీతీరంలో వరి రైతులు కష్టాలు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి సేద్యం చేసిన రైతులకు కన్నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. పంట చేతికొచ్చే దశలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రైతు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బ్యాంకుల్లో, ప్రయివేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకొచ్చి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పంట పండిస్తున్న వరి రైతును తుఫాను గాలి వెంటాడుతోంది.

మండలంలోని తుంగభద్ర నదీతీర గ్రామాలైన మేలిగనూర్, నదీచాగి, కుంభాలనూరు, కుంభాలనూరు క్యాంపు, మురళి, గుడికంబాలి, వల్లూరు గ్రామ రైతులు వరి పంట సాగు చేశారు. సుమారు 2 వేల ఎకరాల్లో వరి పంట సాగయింది. గత మూడు నెలల నుంచి పంటను చీడ పురుగుల నుంచి కాపాడుకుంటూ వచ్చిన రైతులకు తుఫాను గాలి తగిలి వారి ఆశలను ఆవిరి చేస్తున్నాయి. వరి పంట ఇంకా కొన్ని రోజులకు కోతదశకు వచ్చిన సమయంలో తుఫాను గాలివీచడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నా రు. పంట పొలాల్లో వరి పంట తుఫాను గాలికి నేల వాలడంతో, వరి గింజలు రాలిపోవడం, లేక మొలకెత్తడం జరిగి పంట నష్టం జరుగుతోందని రైతులు వాపోతున్నారు.



నేలవాలిన వరి పంట

పంట నష్టం తప్పదు

- ముత్యాల శ్రీనివాసులు



కుమ్మలనూరు క్యాంపు గ్రామానికి చెందిన ముత్యాల శ్రీనివాసులు వరి పంటను సాగు చేశారు. తుఫాను గాలికి పంట నేల వాలిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట నేల వాడడంతో పంట నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. వరి సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

దిగుబడులు తగ్గుతాయి

- రైతు జి.రామస్వామి



తుఫాను గాలి దెబ్బకు నేలవాలడంతో పంట దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయి. చేతికొచ్చిన పంట ఇలా నేల వాలడంతో చాలామంది రైతులకు దిగుబడులు తగ్గి నష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది.

శ్రీమఠంలో సహస్ర కలశ క్షీరాభిషేకం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మూల బృందావనానికి పీఠాధిపతులు శ్రీసుబుధేంద్ర తీర్థులు సహస్ర కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. గురువారం ఐడిఎఆర్‌సి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పండితుల వేద మంత్రాల మధ్య ఈ బృహత్ కార్యాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం ఐడిఎఆర్‌సి సభ్యులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. అంతకుముందు పీఠాధిపతులు శ్రీమంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం మూల రాములకు ప్రత్యేక పూజలు చేసి దూప, దీప, నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని నైవేద్య సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు.

వృత్తివిద్య కోర్సులకు పెరుగుతున్న ఆదరణ

- ఇంటర్మీడియట్ జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి గురువయ్య శెట్టి

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడుతున్న వృత్తి విద్య కోర్సులకు ఆదరణ పెరుగుతోందని ఇంటర్మీడియట్ జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి గురువయ్య శెట్టి తెలిపారు. గురువారం పట్టణంలోని రాంజల రోడ్డులో ఉన్న నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. అక్కడ అందుతున్న కోర్సుల వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు పరీక్షలను కళాశాలలో నిర్వహిస్తున్నారా అని విద్యార్థులను ఆరా తీశారు. రోజువారీగా తరగతులు నిర్వహిస్తున్నారని, పరీక్షలు బాగా రాస్తున్నామని విద్యార్థులు తెలిపారు. బోర్డు పరిధిలో జరిగే పరీక్షలకు 95 శాతం విద్యార్థులు హాజరైనందుకు కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. అంతకుముందు వసూలు చేస్తున్న ఫీజు వివరాలు, అక్కడ విద్యార్థులకు లభిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు నడుచుకుంటున్న కళాశాల మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. కరస్పాండెంట్ సంగటి దేవదానం, అబ్దుల్ బాష, ప్రిన్సిపల్, అధ్యాపకులు డాక్టర్ సలోమి, డాక్టర్ అబ్దుల్ ఖాలిక్, రాజరంగా, స్రవంతి, ప్రీతి, నిఖిల, ప్రవీణ్, దినకర్, త్యాగరాజు, రంగయ్య, విద్యార్థులు ఉన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న గురువయ్య శెట్టి

'పల్లె పండగ'తో ప్రగతి పథంలో గ్రామాలు



హాలహర్విలో స్వాగతం పలుకుతున్న నాయకులు



మంత్రాలయంలో భూమిపూజ చేస్తున్న నాయకులు



కౌతాళంలో భూమిపూజ చేస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పల్లె పండగ' ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కడివెల్ల గ్రామంలో 'పల్లె పండగ' నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గ్రామంలో వలసలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ చట్టం కింద పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభిస్తున్నామని తెలిపారు. **హాలహర్వి**, నిట్రవట్టి, గూళ్యం గ్రామాల్లో 'పల్లె పండగ' నిర్వహించారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ పాల్గొని సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎంపిడిఒ వరలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ పాల్ రెడ్డి, సర్పంచి మల్లికార్జున పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని మాలపల్లి, చౌళహల్లి, సుంకేశ్వరి గ్రామాల్లో 'పల్లె పండగ'లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మాధవరం మాజీ సర్పంచి, టిడిపి నాయకులు ఎన్.రఘునాథరెడ్డి పాల్గొని సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. మూడు గ్రామాల్లో ఉపాధి హామీ చట్టం కింద రూ.24 లక్షలతో సిసి రోడ్లు నిర్మిస్తారని తెలిపారు. అనంతరం గ్రామాల్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జడ్‌టిపి లక్ష్మయ్య, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, నాయకులు ఆర్.లక్ష్మన్న, ఎంపిడిఒ శోభారాణి, పిఆర్ ఎఇ మల్లయ్య, ఇఒఆర్‌డి ప్రభావతి పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని మురళి, కుమ్మలనూరు క్యాంపు-1 గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్, సతీష్ నాయుడు, వీరేష్, సిద్ధయ్య, నాగభూషణ్ గౌడ్, రామన్న గౌడ్, మల్లయ్య, నాగేశ్వరరావు, పట్టాభి, లక్కే గోవిందు, శివమూర్తి, రోహిత్, ముఖేష్, ఎంపిడిఒ సుబ్బరాజు, మాధవ్ శంకర్ పాల్గొన్నారు. **నందవరం** మండలం ముగతి పంచాయతీలో టిడిపి నాయకులు ఈరన్నగౌడ్, భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో 'పల్లె పండగ' నిర్వహించారు. ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు, మినీ గోకులం పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.30 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ పుల్లయ్య, ఎపిఒ శ్రీనివాసులు, ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, వెలుగు సిసి చెన్నమ్మ, నాయకులు దస్తగిరి, కొండయ్య, కడబూరి, ధనుంజయ, తాయన్న, బాలరాజు, నాగరాజు, నరసన్న, ఈరన్న, అర్జున్, రంగన్న పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని పెద్దకడబూరు, నౌలేకల్, ముచ్చిగిరి, కల్లుకుంట గ్రామాల్లో 'పల్లె పండగ' నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, నియోజకవర్గ నాయకులు రామకృష్ణా రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, మండల అధికారులతో కలిసి సిసి రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. టిడిపి నాయకులు మల్లికార్జున, ఏసేపు, ఈరన్న, అంజనేయులు, కల్లుకుంట తాయప్ప, దాసప్పరెడ్డి, నాగప్ప, నౌలేకల్ నాగేష్, నరసింహులు పాల్గొన్నారు.



నందవరంలో భూమిపూజ చేస్తున్న నాయకులు




పెద్దకడబూరులో...

'ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్చాలి'

ప్రజాశక్తి - ఆదోని

శిథిలావస్థకు చేరిన పట్టణ శివారులో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని వేరే భవనంలో మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని మైనార్టీ కాలనీ సమీపంలో హాస్టల్ భవనం ఉందన్నారు. భవనం పైకప్పు శిథిలావస్థకు చేరుకుందని, పెచ్చులూడి పడుతోందని తెలిపారు. విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఎఐ పోరాట ఫలితంగానే భవనం మరమ్మతుల కోసం గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పనులు నాణ్యతగా చేయలేదని విమర్శించారు. మరమ్మతులు కాకుండా ప్రస్తుతం భవన నిర్మాణం పటిష్టంగా చేపట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్, లోకేష్, గణేష్, యశ్వంత్, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

టిడ్కో గృహాల్లో చేరండి

- కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని



పరిసరాలను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణ

పట్టణ శివారులోని సిరుగుప్ప రోడ్డులో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాల్లో లబ్ధిదారులు చేరాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ కోరారు. గురువారం టిడ్కో గృహాల్లో చేరిన వారిని కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇప్పటికే కొన్ని కుటుంబాలు వారికి కేటాయించిన గృహాల్లో చేరి నివాసం పొందుతున్నారని తెలిపారు. వారి రవాణా సౌకర్యార్థం ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేయాలని అధికారులకు లెటర్ రాశామన్నారు. ప్రస్తుతానికి తాగునీటి సమస్య ఉందని లబ్ధిదారులు చెబుతున్నారని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తామని చెప్పారు. కొన్ని ఇళ్లలో ప్లంబింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని కూడా సరి చేస్తామని హామీ ఇచ్చారు. భవనాల సముదాయంలో పిచ్చి మొక్కలు జెసిబి ద్వారా తొలగింపు పనులు ముమ్మరం చేశామన్నారు. పేదలకు సొంతింటి కల సాకారం చేసే దిశగా నిర్మించిన గృహాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, ఉద్యోగులు ఉన్నారు.

రీసర్వే సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

- తహశీల్దార్ కుమారస్వామి

ప్రజాశక్తి - గోనెగండ్ల



గోనెగండ్లలో మాట్లాడుతున్న తహశీల్దార్

గతంలో నిర్వహించిన భూముల రీసర్వేలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కుమారస్వామి తెలిపారు. గురువారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఈనెల 18 నుంచి నవంబరు 6 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన రీసర్వేలో రైతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు వినతి పత్రాలను స్వీకరించనున్నట్లు చెప్పారు. అర్జీలను పరిశీలించి సమస్యను పరిష్కరించనున్నామని తెలిపారు. **ఆలూరు**లో తహశీల్దార్ గోవిందు సింగ్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూముల రీ సర్వే చేసిన గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి నేటి నుంచి 30 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18న మండలంలోని ఎ.గోనేహాళ్, 19న ముసానహళ్లి, 22న తుంబలబీడు, 23న మరకట్టు, 24న కరిడిగుడ్డం, 25న అంగస్కల్, 26న కమ్మరచేడు, 29న కురవళ్లి, 30న ముద్దనగేరి గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూ బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **ఆస్పరి**లో తహశీల్దార్ శివ శంకర్ నాయక్ మాట్లాడారు. 18న శంకరబండ, 19న తురువగల్లు, 22న బిణిగేరి, 23న బనవనూరు, 24న చిరుమాన్ దొడ్డి, 25న చిగిలి, 26న కారుమంచి, 29న ముత్తుకూరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.